# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 18 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/పిట్లం : పిట్లం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, చిన్నకొడప్గల్ గ్రామంలో జొన్నల కొనుగోలుకేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన జొన్నలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించుకోవాలన్నారు. దళారులను ఆశ్రయిస్తే మోసపోక తప్పదని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరుచుకుని మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చి 3371 రూపాయల మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ ఒంటరి శపథంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ డాకూరి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, మోయిన్, ప్రభాకర్‌రావు, మొగులాగౌడ్, పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూసమస్యల పరిష్కారం



ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలక శాశ్వత పరిష్కరం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి,నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని పేర్కొన్నారు.భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు.భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. సీనియర్ ఉన్నత అధికారులు,భూ చట్టాల, న్యాయ నిపుణులు ఎంతో కాలం కసరత్తు చేసిన తర్వాత భూభారతి చట్టం రూపు దాల్చిందని తెలిపారు.సదస్సులో రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలపై వివరాలు తెలియజేసారు.మండలానికి చెందిన రైతుల నుండి భూసంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్ష నిర్వహించారు.కొత్త చట్టంతో తమ సమస్యలు తొలగిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్ ఎంపీడీవో కార్యలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. సమయపాలన పాటించి,ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న ఆదాయ,కుల,నివాస ధ్రువీకరణ పత్రాలుల జాబితాను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రికార్డు గదిని తనిఖీ చేసి అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,మార్కెట్,కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో సుశీల్ రెడ్డి,వ్యవసాయ అధికారి సంధ్యారాణి, రైతులు, అధికారులు, పాల్గొన్నారు.

## జిజిహెచ్‌ను సందర్శించిన డిఎంఇ

**సౌకర్యాల కల్పనపై కలెక్టర్‌తో చర్చించిన అధికారులు**

**ఆస్పత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్యశాఖ మంత్రి**



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని డీఎంఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్రకుమార్ నేతృత్వంలోని ఉన్నతాధి కారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆస్పత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనులపై క్షేత్రపర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీఎంఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్‌ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గింపోవటం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్యనిపుణులున్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్‌లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు పంపిస్తుండటం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీఎంఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. పెండింగ్ పనులపై



వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరన పనులు చేపట్టాల్సి ఉన్న వాటిపై ఆస్పత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్‌తో చర్చించారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

- * పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం
- * వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అండ్ మ్యూటేషన్‌కు భూమి పటం తప్పనిసరి
- * 30 రోజుల్లో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- * ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- * మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- * భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- * ఈనెల 28వ తేదీ వరకు భూ భారతి చట్టంపై విస్తృత ప్రచారం
- * సదస్సుల్లో అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వివరాలు మెయిన్‌లో...

## అంగన్‌వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన

**ఆరేండ్ల లోపు పిల్లల్ని అంగన్‌వాడీలో చేర్పించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆద్వర్యంలో అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్, మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరై కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో ప్రతి నెల ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు నూతన సిలబస్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన



అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాలలో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్‌వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీ సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాఇ. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపివో శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపివో ఫర్వీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న శ్రీచైతన్య కార్పొరేట్ పాఠశాల

* అనుమతులు లేని పాఠశాలలపై చర్యలేవి...?
* ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
* ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

ప్రజాపక్షం/హుజూరాబాద్ : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య కార్పోరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. గురువారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య ఏకశీల పలు కార్పోరేట్ పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరం ముగియక ముందే 2025–26 విద్యా సంవత్సరం అడ్మిషన్లు చేస్తున్నారని పిఆర్‌వోలను నియమించి ప్రచారం నిర్వహిస్తున్నారని, శ్రీ చైతన్య కార్పోరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతూ పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలుచేస్తు రశీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఉపాధ్యాక్షులు కనకం సాగర్, కోశాధికారి విష్ణు, నాయకులు సందీప్, రాహుల్, మణి పాల్గొన్నారు.

## వేములవాడ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి చర్యలు

**జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**



వివరాలు మెయిన్‌లో...

# నిరుపేదలకే 'రాజీవ్ యువ వికాసం' వర్తింప చేయాలి

### బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిషన్ రెడ్డి

**ప్రజా పక్షం/ముత్తారం :** ముత్తారం మండల వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఏలాంటి నిబంధనలు లేకుండానే లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి గురువారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ప్రకటించిన తేదీలలో ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో ప్రభుత్వం అసలు మీ సేవలలో సైట్లు పని చేయక ఇబ్బం దులు పడుతుంటే దరఖాస్తు చేసుకున్న వారికి సిబిల్ స్కోరు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంక్ వారు మభ్య పెట్టడమేనని కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం యువ వికాసం పథకం పేరుకు మాత్రమే నని లబ్దిదారులకు లబ్ధిచేకూర్చి వారిని అర్ధికంగా బలోపేతం చేయడానికి ఏలాంటి నిబంధనలు లేకుండా యువ వికాసం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు

**ప్రజాపక్షం/ముత్తారం :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు అన్నారు. బుధవారం ముత్తారం మండల కేం ద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి దాసరి ప్రసాద్‌గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం పనులు



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్‌రావు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గిరిజన పల్లెలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో బిటి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రారాజ్ పల్లి మానేరు రోడ్డు నుండి పల్లె చివరి వరకు సిసి రోడ్డునిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల ఫేర్‌వెల్ డే సంబరాలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గురువారం రాఘవపూర్ సమీపంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపా రమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసు కోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ



### జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హోటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహా సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు. భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నా యని తెలిపారు. మొదటి ప్యాకేజ్ కింద ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9రాత్రులు, 10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణవదేవి, ఆనంద్‌పూర్, నైనాదేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 18 వేల 150 రూపాయల ఖర్చు అవుతుందన్నారు. రెండవ ప్యాకేజ్ కింద మే 8 నుంచి మే 17 వరకు9రాత్రులు, 10రోజులలో వారణాసి, పూరి,గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్ ,కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవ ప్యాకేజ్ కింద మే 22 నుంచి మే 30 వరకు 8 రాత్రులు, 9రోజులలో అరు ణాచలం, రామేశ్వరం, తంజావూర్, కన్యాకుమారి, త్రివేంద్రం , త్రిచి, మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14వేల700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. నాల్గవ ప్యాకేజ్ కింద జూన్ 4 నుంచి జూన్ 12 వరకు 8 రాత్రులు , 9 రోజులలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృశ్నేశ్వర్, ఎల్లోరా, మోహం,నాగ్‌పూర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు.భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్‌లో పాల్గొనాలి అనుకుంటే www.irctctourism.com వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్స్ఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీలో గర్భిణులకు సీమంతం



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం ఆరెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు గురువారం సీమంతం చేశారు. ముఖ్య అతిధిగా సూపర్‌వైజర్ నిర్మల హాజరై గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆరు నెలలు దాటిన చిన్నారుకులు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండేందుకు ఈ ఆహారం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ లావణ్య ఆద్వర్యంలో ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి , ఏఎన్ఎం శ్రీలత, ఆశావర్కర్లు పద్మ, రాజమణి, లక్ష్మి , సఖి కేంద్ర నిర్వాహకులు శైలజ, ఆయా రాజమణి తదితరులున్నారు.

# అంగన్‌వాడీలో ప్రీస్కూల్ మేళా



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లల్ని పంపి ంచాలని కోరారు. ఆటపాటల ద్వారా విద్య బోధన ఉంటుందని తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తల్లులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఏఎన్ఎం అరుణ, సరస్వతి, వివోఏలు సరిత, అనుష, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్త హేమలత, లావణ్య, సుష్మ తదితరులున్నారు.

# డిజిటల్ తరగతి గదులు ప్రారంభం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కాశ్మీర్‌గడ్డలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తర గతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందన్నారు. ఉపాధ్యాయులు మెళ కువలతో పాఠశాలను బోధించాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విధ్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నా స్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మీ పతి నాలుగోవ సంవత్సరికం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మాజీ వార్డు సభ్యుడు ముంజం అశోక్ తో పాటు గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పదవి నుండి తొలగింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ :** క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన పెద్దపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష పదవి నుండి దాసరి సతీష్ ను తొలగించినట్లు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి అంబాల నరేష్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో ప్రకటించారు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటాలు చస్తూ ఎస్సీ వర్గీకరణ సాదించుకున్నామని, సంబరాల కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల అధ్యక్షుడుపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# పేద ప్రజల కోసం రక్తదానం



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** పేదప్రజల కోసం రక్తదానం చేయాలని యజ్ఞ ఎన్‌లైట్ సొసైటీ వ్యవస్థాప కుడు, దేశ స్వేచ్ఛ పత్రిక సంపాదికుడు పల్లె శాంతిరాజ్‌పిలుపునిచ్చా డు. గుడ్ ఫ్రైడే ఈస్టర్ సంద ర్భంగా హనుమంతుని పేట గ్రామంలో పల్లె శాంతిరాజ్ తన ఇంటి ప్రాంగణంలో గురు వారం రక్త శిబి రాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వారి సమక్షంలో రక్తదానం శిబిరం ఏర్పాటుచేసి, రక్తహీనత సమస్యతో బాధపడుతున్న ఈ రోగులకు రక్తం ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గిద్యోన్, స్టీఫెన్,దేవా, సురేష్, నరేష్, ఎలీషా, ఆదిత్య, అబ్రహం, అభి,క్రాంతి కుమార్, పల్లె ఆనందం,ఆరేపల్లి రఘు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండలంలోని గట్టుభూత్కూరు శివారులోని రైస్‌మిల్లులో పనిచేస్తున్న ముకేష్ అనే బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి వద్ద పోలీసులు గంజాయి పట్టుకున్నారు. పక్కా సమాచారంతో గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ నిందితున్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

## నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం సభ్యుల నియామకం పూర్తయిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని ఎన్నికల అధికారిగా, జిల్లా సహకార అధికారి కార్యాలయ సిబ్బంది అనూష పర్యవేక్షకులుగా మండల సమాఖ్యలో నూతన అధ్యక్షులు, చైతన్య జ్యోతి జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ కలిసి జిల్లా సమైక్య నూతన పాలకవర్గ సభ్యుల నియామకం చేశారు. జిల్లా సమాఖ్య పాలక వర్గం సభ్యుల నుంచి పదాదికారులు గా పాలకుర్తి మం డలం నుంచి ఎస్.స్నేహ అధ్యక్షురాలిగా, ముత్తారం మండలం నుంచి జే. శోభ కార్యదర్శి, పెద్దపల్లి మండలం నుండి జి.స్వప్న కోశాధికారిగా నియమితులయ్యారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జె. రవి కుమార్, డిపిఎం కె.రవి, జిల్లా సమాఖ్య సిబ్బంది అన్ని మండల సమాఖ్య నూతన అధ్యక్షులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు స్వాగతం, సన్మానం

**ప్రజాపక్షం/అంతర్గాం :** భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు గురువారం అంతర్గాం మండలానికి వచ్చిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తహసీల్దారు తూము రవీందర్ పటేల్, పొట్యాల తాజా మాజీ సర్పంచి ఎదులాపురం నీరజ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బరుపటి శ్రీనివాస్‌లు స్వాగతం పలికారు. కలెక్టర్ శ్రీహర్షను శాలువాలతో సన్మానించి స్వాగతం పలికినట్లు వారు తెలిపారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్ గ్రామ శివారులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వేసవి కాలం దృష్ట్యా వారి దాహార్తిని తీర్చేందుకు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య మజ్జిగ ప్యాకెట్లను గురువారం పంపిణీ చేశారు. కూలీలు పనిచేసే చోటకు వెళ్లి మజ్జిగ అందజేశారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచి బదావత్ జ్యోతి శంకర్ నాయక్, నాయకులు బడుగు మహేందర్, ముస్కె లింగస్వామిలు పాల్గొన్నారు.

## కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని టీటీఎస్ అంతర్గాం గ్రామ కార్యదర్శి అంకం రవి వేధింపుల కారణంగానే గ్రామ పంపు ఆపరేటర్ బానాల రాజేష్ ఇటీవల ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని, కార్యదర్శి రవిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచి మామిడిపల్లి బాపయ్య, సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు బొంకూరి మధు, జిల్లా కోకన్వీనర్ ఇండిబెల్లి రవీందర్‌కుమార్‌లు డిమాండ్ చేవారు. గురువారం వారు బానాల రాజేష్‌ను పరామర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, గత పదేళ్లుగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న రాజేష్‌ను ఏవరూ కూడ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. తన వ్యక్తిగత పనులు చేయనందు వల్లనే రాజేష్‌పై కక్ష కట్టి పని ఒత్తిడి చేస్తూ కుల వివక్ష చూపుతూ గత ఆరు మాసాలుగా వేధింపులకు గురి చేశాడరన్నారు. ఏ తప్పు చేయకున్న నోటీసు ఇచ్చి రాజేష్‌ను బెదిరింపులకు గురి చేశాడని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి అంకం రవిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు మాడ నారాయణ రెడ్డి, బానాల స్వామి, ఇండిబెల్లి విజయ్, ఒల్లెపు మల్లేష్, ఆర్.శోభన్‌బాబు, మెగ్రాద్దోన్‌లు పాల్గొనారు.

## ఏకాగ్రత ఉంటే విద్యారంగంలో రాణిస్తారు

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**ప్రజాపక్షం/చొప్పదండి:** విధ్యార్థులు ఏకాగ్రత ఉంటే విద్యారంగంలో రాణిస్తారని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ స్కూల్‌లో కరెస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఒడ్నాల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన పాఠశాల ద్వితీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విధ్యార్థికి పాఠశాల విద్య కీలకమైనదన్నారు. ఒక ఇంటి నిర్మాణానికి పునాది ఎలాంటితో ఈ పాఠశాల విద్య విధ్యార్థి జీవితానికి అలాంటిదన్నారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ సంధర్బంగా పాఠశాలలో విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. పాఠశాల డైరెక్టర్లు ఎలిగేటి సంజీవ్, పొన్నాల మహేందర్, ఒడ్నాల నవీన్ కుమార్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ముందుచూపుతోనే ప్రతి ఎకరాకు సాగునీరు

కెసిఆర్ చిత్రపటానికి క్షీరాబిషేకం



**ప్రజాపక్షం/అంతర్గాం :** తెలంగాణ తొలి సీఎం కెసీఆర్ ముందుచూపుతోనే రామగుండం నియోజకవర్గం నేడు సస్యశ్యామలంగా మారిందని, రూ.80 కోట్లతో మూర్మూర్ వద్ద ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆయన ఏర్పాటు చేయడం వల్లనే అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఆయన మూర్మూర్ వద్ద కెసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేసినప్పటికి రామగుండం నియోజకవర్గానికి చుక్కనీరు ఇవ్వలేదన్నారు. స్థానిక రైతాంగానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఇవ్వాలనే ఆలోచనే నేడు 27 ఎల్, 17 ఎల్ కాలువల ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అంతర్గాం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు కోల సంతోష్‌గౌడ్, ఇంజపురి నవీన్, సీనియర్ నాయకులు గోపు అయిలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్‌రావు, నాయకులు కోల లత, బండారి ప్రవీణ్‌కుమార్, మెరుగు పోషం, కొల్లూరి సతీష్, అర్నపల్లి శ్రీనివాస్, బాదె అంజలిలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రాజీవ్ రహదారిపై బస్సు లారీ ఢీ

- డ్రైవర్ తో పాటు 25 మందికి తీవ్రగాయాలు ఐదుగురి పరిస్థితి విషమం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా రాజీవ్ రహదారిపై వస్తున్న బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 25 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన పెద్దపల్లి మండలం అందుగులపల్లి, అప్పన్నపేట గ్రామాల మధ్య చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..రాజీవ్ రహదారిపై పెద్దపల్లి మండలం అందుగులపల్లి,అప్పన్నపేట గ్రామాల మధ్య మరమ్మతులపనులు జరుగుతుండగా రోడ్డునువన్‌వే చేశారు.

## గోదావరిఖనిలో కాంగ్రెస్ నాయకుల నిరసన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేర్లు చేర్చడాన్ని నిరసిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నగరశాఖ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రతిపక్ష నేతలను రాజకీయంగా వేధింపులకు గురి చేస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీని, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరైందికాదన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు రాజకీయ ప్రతికారపు దాడుల్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదరబోయిన రవికుమార్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, పెద్దెల్లి ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, కొలిపాక సుజాత, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని గుండి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విధ్యాధికారి అంబాటి వేణుకుమార్ హాజరై మాట్లా డారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల హెచ్ఎం తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి గుండి ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ చిలువేరి స్వప్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, మ్యాకల నాగరాజు, మడ్డి మనోజ్, ఉత్కం శ్రీనివాస్, మచ్చ పవన్ కళ్యాణ్, మంద రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో వీడ్కోలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరీ ంనగర్ రూరల్ మండలం లోని నగునూరు సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర విధ్యార్థులకు వీడ్కో లు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా కళాశాల వి ద్యార్థినులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాలు అలరిం చాయి. ప్రిన్సిపాల్ డాక్టర్.టి. మాలతి మాట్లాడుతూ విధ్యార్థినిలు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై భవిష్యత్తు దిశా నిర్దేశనం చేశా రు. ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సమత, సీనియర్ అధ్యాపకులు టి.సురేష్ కుమార్, ఎస్.పద్మజ, ఈ.వెంకటేశ్వర్లు, పి.శంకరయ్య, కళాశాల కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ ఎం.కళ్యాణి, ఈశ్వరమ్మ, మష్రత్ బుట్టాల్, ఇమ్రోజ్ షాహేవర్, అధ్యాపకులు, విధ్యార్థినులు పాల్గొన్నారు.

## లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నియామకం చేస్తూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా తణుకు మహేష్, అసిస్టెంట్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా కొండ్ర మౌనిక నియమితులయ్యారు. వీరు ఆర్థిక స్తోమత లేని నిందితులకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తారు. కాగా ఇట్టి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు అభినందించారు.

## అంగన్‌వాడీలో పోషణ పక్షం




**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ అర్బన్‌లో సవరన్‌స్ట్రీట్ సెక్టార్‌లో అంగన్‌వాడీ ఫస్ట్ సెంటర్‌లో పోషణపక్షంలో భాగంగా ఎన్ఆర్‌సి నేషనల్ కమిటీ చిన్నారులకు ఆకలి పరీక్షలు నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. తప్పిపోయిన బాలురు, వేదింపులకు గురైన పిల్లలు, అక్రమ రవాణా, బాలకార్మికుల సంరక్షణకు అవసరమైన 1098పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి, ప్రియాంక, అంగన్‌వాడీ టీచర్ అశ్విని, హెల్పర్ అపర్ణ, తల్లులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల గరం..గరం..!!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట** : వడ్ల కొను గోలు కేంద్రం వద్ద ఉన్న ఫ్లెక్సీలో సిరిసిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటో లేదని గంబీరావుపేటలో జరిగిన ఘటనలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది.అది కాస్త లొల్లిగా మారింది,దీందో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరియైంది కాదని మండిపడ్డారు.విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట నుండి సిరిసిల్లా కు సంఘటన వివరాలు తెలుసుకుందామని వెల్లె మార్గంలో పీఏసీఎస్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి,సెస్ డైరక్టర్ వర్సకృష్ణహరిని వెంకటాపూర్ వద్ద ఆపి వారిని పోలీసులు నిలువరించారని మీడియాతో తెలిపారు

## ప్రతాప చంద్రమౌళికి, కుమ్మరి శంకర్‌కి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 1984లో అంబేద్కర్ విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచ్ ప్రతాప చంద్రమౌళిని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ 1984 ప్రాంతంలో సర్పంచిగా ఉన్న ప్రతాప చంద్రమౌళి వేములవాడ పట్టణ నడి ఒడ్డున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎంతగానో కృషి చేశారని, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం పోరాడుతున్న సెంట్రింగ్ కార్మికుల పక్షాన నిలబడి మానవత్వాన్ని చాటుకున్న మహా మనిషి ప్రతాప చంద్రమౌళి అని ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వేములవాడ డివిజన్ స్థాయి అంబెడ్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులను కోఆర్డినేట్ చేసిన కుమ్మరి శంకర్ ని జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, గుడిసె మనోజ్ కుమార్, పర్లపెల్లి అంజి, మూలే కిషోర్, జింక శ్రీధర్, కడారి రాములు, కుమ్మరి లక్ష్మి రాజం, కోరెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుల ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడ్డ 29 మంది క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు.క్షతగాత్రులకు మనోధైర్యాన్ని అందించి ప్రమాద సంఘటన వివరాలను పోలీస్ వారిని ఆర్‌టిసి వారిని అడిగి తెలుసుకొని అనంతరం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిడింటెంట్ శ్రీధర్, పెద్దపల్లి ఆర్‌టిసి ఆర్ఎం ,ఎ.సి.పి గజ్జి కృష్ణా, సి.ఐ ప్రవీణ్, ఎస్సైలు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలోని ఎన్‌టిపిసి హెలిప్యాడ్ ట్యాంక్ నుంచి నర్రశాలపల్లి ప్రభుత్వ పాఠశాల వరకు రూ.2 కోట్లతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పాలనపరమైన ఆమోదం తెలుపుతూ నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. 5వ డివిజన్‌లో ప్రధాన రహదారైన ఈప్రాంతంలో సరైన రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సూచన మేరకు కలెక్టర్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** ఏప్రిల్ 27న తలపెట్టిన ఛలో వరంగల్ ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మడ లక్ష్మి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించి బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాల కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరుగుతున్నందున బహిరంగ సభకు నియోజవర్గం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి క్రాంతి కుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, మాజీ కౌన్సిలర్లు విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, సిరిగిరి చందు, నాయకులు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, శ్రీకాంత్ గౌడ్, మ్యాకల రవి, మం తెన సంతోష్, ఈర్లపల్లి రాజు, గోపు పరశురాములు, కృపాల్, ఇస్మాయిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : రాజీవ్ రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం సాయంత్రం పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో రాజీవ్ రహదారి పై ఆర్టిసి బస్సు,లారీ ఢీ కొట్టగా, ప్రమాదంలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి, అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తుందని తెలిపారు.ప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరో 10 పదిమంది వైద్య బృందం సకాలంలో అటెండ్ కావడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద బాధితులకు సత్వరమే మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్,ప్రకటనలో తెలిపారు.

## మాజీ సెస్ సభ్యుని కుటుంబాడికి పరామర్శ



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామం లో గత రెండు రోజుల క్రితం మరణించిన గ్రామ తొలి సర్పంచ్, మాజీ సెస్ డైరెక్టర్ కేతిరెడ్డి రామిరెడ్డి కుటుంబాన్ని పలువురు రెడ్డి సంఘం సభ్యులు పరామర్శించారు. రా జన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి. అనంతరం రామిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.జిల్లా ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృ ష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కంకణాల శ్రీనివాస్‌రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, వరుస కృష్ణహరి, తదితరులు ఉన్నారు.

**అధ్యక్షుడికి సన్మానం..** రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు తొలిసారిగా పెద్దలింగాపూర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి ని సన్మానించిన గ్రామ రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు, కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## వడదెబ్బతో ఆటో కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/ వేములవాడరూరల్:** వడదెబ్బతో ఆటో కార్మికుడు మృతి చెందిన సంఘటన వేము లవాడ రూరల్ మండలం హన్మాజీ పేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే గ్రామానికి చెందిన శంకరయ్య (46) అనే వ్యక్తి స్థానికంగా ఉంటూ ఆటో నడుపుకుంటూ కుటుం బాన్ని పోషిం చుకుంటున్నాడు. బుధ వారం శంకరయ్య కుటుంబ సభ్యులతో కలిసి పలు శైవ క్షేత్రాలకు వెళ్లి అస్వస్థతకు గురై ఇంటికి చేరుకున్నాడు. అయితే ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసే సరికి శంకరయ్య నిర్జీవంగా పడి ఉండటన్ని చూసి ఆందోళన చెందారు. వెంటనే అతన్ని స్థానిక వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే శంక రయ్య వడదెబ్బతో మృతి చెందాడని వైద్యులు దృవీకరించారు. మృ మృతుడికి భార్య, కుమార్తె కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటు ంబానికి చెందిన శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం** : ముత్తారం మండలంలోని లక్కారం, సర్వారం, పారుపల్లి, జిల్లాలపల్లి, సీతంపల్లి, ధర్యపూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. “ఏ” వన్ గ్రేడ్ వరి ధాన్యానికి కింటాకు రూ.2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గోపాల్ రావు,కొంకటి మల్లయ్య, గిరి వీరేందర్, ఎలువాక కొమురయ్య, మాజీ సర్పంచ్ గాధం స్రవంతి శ్రీనివాస్, సల్ల సతీష్ పాల్గొన్నారు.

## రజతోత్సవం సభకు తరలిరావాలి

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**ప్రజాపక్షం/ముస్తాబాద్** : ముస్తాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎంపిపి జనగామ శరత్ రావు నివాసంలో మండల స్థాయి కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు అన్ని గ్రామాలలో కార్యకర్తలతో సమావేశానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ ని ర్మాణం చేపట్టిన 25 సంవత్సరాల సందర్భంగా రజతోత్సవ సభకు గ్రామ గ్రామానా అధిక సంఖ్యలో తరలి రావాలని ప్రతి కార్యకర్తకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జనగామ శరత్ రావు, మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, మాజీ జెడ్పి కో ఆప్షన్ సర్వర్‌పాషా, మాజీ సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పథకాలు హర్షణీయం

* ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకం గిరిజనులకు లాభదాయకం
* లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జీ బానోత్ నరేష్ నాయక్



**ప్రజాపక్షం/కోనరావుపేట** : గిరిజనుల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు హర్షణీయమని ఇందిరా గిరి సోలార్ జల వికాస్ గిరిజనులకు లాభదాయకంగా ఉంటున్నదని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జీ బానోత్ నరేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పోడు భూముల పట్టాలు అందుకున్న గిరిజన రైతులకు మేలు జరిగే విధంగా కాంగ్రెస్ ప రభుత్వం ఇందిర గిరి సోలార్ జల వికాసం పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీంతో పోడు పట్టాలు ఆర్ఓఎఫ్ఆర్ అందుకున్న లబ్దిదారులకు ఈ పథకం కింద జియో లాజికల్ సర్వే చేయించి బోరు వేయించి, వాటికి సోలార్ మోటార్లు బిగించి రైతులకు జీవనోపాధి కల్పించేందుకు పథకాన్ని రెండుజిల్లాల్లో ఆదిలాబాద్, కొత్తగూడెంలో పైలట్ ప్రాజెక్టు గా మొదలుపెట్టారని, ఈ పథకానికి గాను సుమారు 12,500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దీనిని గిరిజన అడవి బిడ్డలు, పోడు భూముల రైతులం స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా పైలట్ ప్రాజెక్టులో భాగంగా లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రభుత్వానికి, సియం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇస్లావత్ రాజు నాయక్, అజ్మీరా అమృత్ లాల్, దేశాయ్, అజ్మీరా మదన్ నాయక్, తిరుపతి నాయక్‌లు పాల్గొన్నారు.

## పోషకాహారంతో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం

* ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాలక్ష్మి



**ప్రజాపక్షం/ కోనరావుపేట :** అంగన్వాడీలో అందించే వి లువైన పోషకాహారంతో గర్భిణీలకు బాలింతలకు, చి న్నారులకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాలక్ష్మి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోన రావుపేట మండలంలోని బావు సాయిపేట అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ గంగ లక్ష్మి మాట్లా డుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ఎంతో విలువైన పోషకా హారాన్ని అందిస్తుందని దానిని క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్‌కు వచ్చే గర్భిణీలు బాలింతలు తీసుకోవాలని ముర్రు పాలతో తల్లికి బిడ్డకు క్షేమంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ స్కూల్‌కు వచ్చే పిల్లలకు ప్రీ స్కూల్ మేళ కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ రాధిక, అంగన్వాడీ టీచర్లు మాధవి, కనక లక్ష్మి , వెంకట రమణ దేవి, ఆశా కార్యకర్తలు బాబాయ్, రమణ, అంగన్వాడీ ఆయాలు పోషవ్వ, ఉమా, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం / బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బేతాళ స్వామి జాతర సందర్భంగా ప్రజలకు మంచినీటి సౌకర్యం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేస్ యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ సభ్యుల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాశీనాథ్, మంజూర్, దామోదర్,సుధాకర్, నరేందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల గోదాంను తనిఖీ చేసిన ఎడిఎ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** బిచ్కుంద డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అమీనాబీ గురువారం నిజాంసాగర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు, ఎరువుల దుకాణాలు, గాయత్రి చెక్కెర కర్మాగారంలో ఉన్న ఎరువుల గోదాంను తనిఖీ చేశారు. యూరియా ఇతర ఎరువుల నిల్వల రిజిస్టర్‌లు పరిశీలించారు. ఆధార్‌కార్డు తీసుకుని వచ్చిన రైతులకు ఈ పాస్ యంత్రం ద్వారా అవసరమైన ఎరువులు విక్రయించాలన్నారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అమీనాబీ,మండలవ్యవసాయాధికారి,ఎఇఒసా గర్, సిఇఒ సాయిలు,వ్యాపారులు ఉన్నా రు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిర డివిహెచ్‌ఓ సందర్శన

**ప్రజాపక్షం/సోన్ :** ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని డివిహెచ్‌ఓ బాలిక్ అహ్మద్ ఆకస్మికంగా గురువారం సందర్శించారు.మండలంలోనిసాకేర గ్రామంలోని పాడి రైతులందరూ గిలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని అన్నారు.రైతులు అడిగినటువంటి సందేహాలను నివృత పరిచారు.మండల పశు వైద్య సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిఎస్ ఓం ప్రకాష్ ,జేవివో మురళి,ఎల్ఎస్ఎ సుప్రియ ,హెచ్ఏ గోల సాయన్న,గోపాలమిత్రలు జంగం సురేందర్,సురేష్ లు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రుపొందించిన అత్యున్నత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా సంగెం శ్రీరాంపూర్, కొత్త దామరాజుపల్లి, పాత దామరాజుపల్లి, వాల్గొండ, గ్రామాలలో నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడేలా ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎంసి చైర్మన్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, ఏఎంసి డైరెక్టర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బిసిల న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన ప్రదర్శన



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** బిసి వర్గాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 17 రోజులుగా దేశ రాజధాని ఢిల్లిలో ఆమరణ దీక్ష చేస్తున్న హిందూ బిసి మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ దీక్ష విరమణకు కేంద్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని బిసి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం బత్తుల సిద్దేశ్వర్ దీక్షకు సంఘీభావంగా గురువారం మంచిర్యాల బిసి భవన్‌లో ప్రదర్శన నిర్వహించారు. దేశవ్యాప్త జనగణనలో కులగణన చేపట్టాలని తెలంగాణ బిసి రిజర్వేషన్ బిల్లుని రాజ్యాంగపు 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలన్న డిమాండ్లకు మద్దతుగా బత్తుల సిద్దేశ్వర్ ఆమరణ దీక్ష చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేశంలో మెజార్టీ వర్గమైన బిసిల న్యాయమైన డిమాండ్ల విషయంలో దాడుగుమూతలు ఎందుకని వారు ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడుతామని హామీ నిచ్చిన నరేంద్రమోడి ప్రభుత్వం నేడు బిసిలను మోగిస్తున్నదని వారు తెలిపారు. బిసిల లిస్టులో ముస్లింలు ఉన్నారనే సాకుతో తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తున్న బిజెపి నాయకులు తాము అధికారంలో ఉన్న గుజరాత్, కర్ణాటకల్లో ముస్లింలకు బిసి హోదా కల్పించింది నిజం కాదా అని ప్రశ్నించారు. అగ్రవర్ణాల ఒత్తిడిలకు తలొగ్గి బిసిల న్యాయమైన డిమాండ్ల విషయంలో సాకులు వెతకడం మానుకోవాలని వారు కోరారు.న్యాయమైన హక్కుల కోసం బిసి బిడ్డలు మరింత సమరశీలంగా ఉద్యమించాలని బిసి ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ,లో బిసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బిసి రాజ్యాధికార సమితి జిల్లా కో ఆర్డినేటర్ చలమల్ల అంజన్న, రిటైర్డ్ ఎంఇఓ శ్రీరామోజు కొండయ్య, బిసి సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామదాసు, వేముల అశోక్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే విజయం మన చెంతకు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** విద్యార్థులు,నేటి యువత ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయము మన ముంగిట్లో ఉంటుందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు.గురువారం పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమములో ఇదే పాఠశాలలో ఇంతకు ముందు పనిచేసి ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన నవీన్,మారుతి,అఖిల,సుజాత ఇటీవల డాక్టర్ పట్టాను పొందిన బోనగిరి శ్రీనిజ,గురుకుల ఉపాధ్యాయురాలిగా ఎంపికైన వెన్నం అనూష ను సన్మానించారు.ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులు,గురువులకు మంచి పేరు తేవాలని ప్రేరణాత్మకమైన సందేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్, గడుప దీప్తి,దొమ్మాట శోభారాణి,సయ్యద్ ఫరాజ్ అహ్మద్ ,కిషన్ ప్రసాద్,విజయ్ కుమార్,మహ్మద్ షఫీ,రవి,చ ందన ,లక్ష్మ ణ్‌రావు,కడుకుంట్ల సాయికుమార్,పుప్పాల స్వప్న, సృజన,ఝున్సీరాణి పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం



**ప్రజాపక్షం/ మందమర్రి :** సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే విద్యా విధానంతో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రాథమికోపాధ్యాయులు తెలిపారు. 2025, 26 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించామని వారు తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా, సీనియర్ ఉపాధ్యాయులచే నైపుణ్యాలతో కూడిన విద్య అందించబడుతుందన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి స్కౌ ట్స్ అండ్ గైడ్స్, డ్రిల్, డ్రా యింగ్, మ్యూజిక్, యోగా, కరాటే వంటి అంశాలకు ప్రా ధా న్యం ఇస్తున్నామని, విద్యార్ధులలో తృప్తికరమైన అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని చెప్పా రు. ప్రవేశాలకు సంబంధించి పూర్తి వివరాల కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ పురుషోత్తం ను 9849 215692 నంబర్‌లో సంప్రదించవచ్చుని పేర్కొన్నారు.

## యూ డైస్ ప్లస్ వెరిఫికేషన్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** విద్యాశాఖ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో గతంలో యుడైస్ ప్లస్‌లో నమోదు చేసిన వివరాలు పరిశీలించేందుకు డైట్ కళాశాలకు చెందిన ఛాత్రోపాధ్యాయులను పరిశీలకులుగా పంపించారు. ఈ మేరకు నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ కాంప్లెక్స్ పరిధిలో గల మాగి ప్రాథమికోన్నత పాఠశాల, గోర్గల్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల సంఖ్య, పాఠశాల గదుల సంఖ్య, మరుగుదొడ్ల సంఖ్య, ఉపాధ్యాయులు వారి వివరాలు సేకరించారు. వీటితో పాటు కిచెన్, గార్డెన్, తాగునీరు, ఇంటర్‌నెట్, కరెంటు తదితర అంశాలపై వారు వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ బి.శ్రీధర్‌కుమార్, ఛాత్రోపాధ్యాయురాలు మైక్ హుస్నీసా, గోర్గల్ ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఉపాధ్యాయులు శివశంకర్, మాగి ప్రధానోపాధ్యాయిని సమీనాబేగం, ఉపాధ్యాయులు భీంరావు, ప్రవళిక, విఘ్నేశ్వరి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా కంజర భూమయ్య



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలు ఈనెల 15 నుంచి 17 వరకు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్టణంలో నిర్వహించారు. ఈ మహాసభల్లో జిల్లావాసి కంజర భూమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి సుధాకర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఓమయ్య, రాజేశ్వర్, చక్రపాణిలతో పాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత టీకాలు



**ప్రజాపక్షం/మాక్లూర్ :** మాక్లూర్ మండలంలోని దుర్గానగర్ తండాలో పశువైద్యులు ఆధ్వర్యంలో ఉచితంగా 447 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యులు మాట్లాడుతూ పాడి రైతులందరికి ప్రతి ఒక్కరు ఈ టీకాలను వేసుకోవాలని వారు సూచించారు. పాడి రైతులందరికి పశుపోషణపై సూచనలు జారీచేశారు. ఎండ తీవ్రతకు అనుకూలంగా పశువులను ఎక్కువగా చల్లటి ప్రదేశాలలో ఉంచాలని ఎక్కువమొత్తంలో నీటిని అందించాలన్నారు. పశువుల పెంపకంపై పలు రకాల సూచనలు జారీచేశారు. కార్యక్రమంలో మాక్లూర్ పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బిగాల గణేష్ జన్మదినం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు నీలగిరి రాజు ఆధ్వర్యంలో సుభాష్‌నగర్‌లోని బాలసదన్‌లో కేక్ కట్ చేసి నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ పులి జైపాల్, ఉల్లెంగ భూపతి, గైని మహేష్ పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని దొన్కల్ గ్రామంలో గురువారం పశువైద్య, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో దొన్కల్ గ్రామంలో పశువులకు (ఆవులు, గేదులకు) ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల వేశారు. ఈ కార్యక్రమాన్నిజ ఇల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ రోహిత్ రెడ్డి పర్యవేక్షించి, రైతులకు గాలికుంటు వ్యాధి పట్ల తగు సూచనలు అందచేశారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడటం వల్ల నోటిలో పుండ్లతో చొంగ కారటం, కాలి డెక్కలలో పుగుళ్ల ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, చూడి పశువుల్లో అబార్షన్లు అవ్వడం వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. కావున పాడి రైతులు ముందు జాగ్రత్త చర్యలలో గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా తమ పశువులకు తీసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు టి.అనిల్, ఏలేటి రాజేశ్వర్, టి.అశోక్, బి.అనిల్, పశువైద్యాధికారి డాక్టర్ గౌతమ్ రాజ్, సిబ్బంది ఎల్‌ఎస్ఏ కె.తైసేం, వెటర్నరీ అసిస్టెంట్ జ్యోతి, ప్రభాకర్, జమెల్ పాల్గొన్నారు.

## రెండు లక్షల ప్రమాద బీమా అందజేత



**ప్రజాపక్షం/మల్లాపూర్:** ండలంలోని గుండంపల్లి గ్రామానికి దిన గొర్రె రాజం రోడ్డు ప్ర మాదంలో మృతి చెందగా ప్రధాన మంత్రి సురక్ష భీమ యోజన పథకం కింద చెక్కు మంజూరు అయింది. కాగా గురువారం గ్రామపంచాయ తీ కార్యాలయం ఆవరణలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాము, ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌లు రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## తల్లితండ్రి లేని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ



ప్రజాపక్షం/పిట్లం:పిట్లం మండలంలోని చిల్లర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హేంసింగ్ తన 25వ పెళ్ళి రోజును పురస్కరించచుకుని పాఠశాలలో చదువుతున్న తల్లి,తండ్రి లేని 9 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుమతిగా అందించారు. ఆయన మాట్లాడుతూ తన పెళ్ళిరోజున దుబారా ఖర్చు చేయకుండా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు విద్యార్థులు హేంసింగ్ దంపతులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ఉపాధ్యాయులు హన్మండ్లు, బన్సీలాల్, రాములు, నిర్మల, శ్రీనివాస్, కేశ్యా, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:సిపి సాయిచైతన్య బుధవారం భీమ్‌గల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్‌రెడ్డి, భీమ్‌గల్ సిఐ పొన్నం సత్యనారాయణ, ఎస్సైలు మహేష్, అనిల్‌రెడ్డి, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సిఐ రాజేంద్రప్రసాద్




ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :వేసవి ఉష్ణతికి ఉపశమనం కల్పించేందుకు ప్రజల సేవలో చలివేంద్రాలు ప్రారంభించడం అభినందనీయమని సిఐ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కాగజ్ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో బాలభారతి హైస్కూల్ 1996–97 బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవిలో దాహాన్ని తీరుస్తూ, సాధారణ ప్రజలకు ఉపశమనం కల్పించే ఈవిధమైన చర్యలు సమాజంలో మంచి సందేశాన్ని ఇస్తాయని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలభారతి హైస్కూల్ యాజమాన్యం, వసీమ్, గుల్లపెల్లి నాగేశ్వర్ రావు, రియాసత్ అలీ, పంజాలా రవి, 1996–97 బ్యాచ్ సభ్యులు పాల్గొన్నారు. చలివేంద్రాన్ని బ్యాచ్ సభ్యులందరూ కలిసి సమాహారంగా ఏర్పాటు చేశామని, పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# లాఠీ దెబ్బలకు, తాటాకు చప్పలకు భయపడం

### తులం బంగారం అడిగితే పోలీసులతో కొట్టిస్తారా..?

### ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం భీంగల్ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ఎన్నికల్లో ఇచ్చిన హామీ పెళ్లికి లక్ష రూపాయాలతో పాటు తులం బంగారం ఇచ్చే హామీపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులతో కొట్టించడం తగదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలు ప్రశ్నిస్తారని, ప్రశ్నిస్తే పోలీసులతో లాఠీ దెబ్బలు కొట్టిస్తారా..? అని దీనిని ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకుల తీరుపై, మంత్రిపై ధ్వజమెత్తారు. బాల్కొండ నియోజకవర్గ చరిత్రలో ఇలాంటి ఘటనలు ఎప్పుడు గతంలో జరగలేదని, దీని అంతటికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డే కారణమని, దీనికి బాధ్యత వహిస్తూ తులం బంగారం అడిగితే లాఠీ దెబ్బలు కొట్టడం వలన చాలా మంది గాయపడ్డారని, వారికి బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని మోర్తాడ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కల్లేడ ఏలియా డిమాండ్ చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల తరపున పోరాడుతామని, మీ అధికార జులుంతో పోలీసులను అడ్డుపెట్టుకొని లాఠీ దెబ్బలకు, తాటాకు చప్పుళ్లకు తాము భయపడేది లేదన్నారు. ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బద్దం రవి, మాజీ వైస్ ఎంపీపీ తోగటి శ్రీనివాస్, మాజీ ఆర్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పర్స దేవన్న, మోర్తాడ్ పీఎసిఎస్ ఛైర్మన్ కల్లెం బద్దం అశోక్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలపై రౌండ్‌టేబుల్ సమావేశం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలపై ఈనెల 19న ఉదయం 10.30 కు రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించనున్నామని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కోయేడి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు. ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో ఇటీవల వీడీసీలు గౌడ గీత కుటుంబాలను సాంఘీక బహిష్కరణ, కులాన్ని బహిష్కరించటంతో పాటు గౌడ మహిళలను గుడిలోకి రానివ్వకుండా అవమానపర్చటం ఇది సరికాదని ప్రశ్నిస్తే గీత కార్మికులకు ఆధారమైన ఈతవనాన్ని తగలపెట్టనివ్వటం లాంటి వీడీసీల ఆగడాలు సభ్యసమాజం తల దించకునేలా ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో వృత్తులపై ఆధారపడి బతికే బడుగు, బలహీనులపై వీరి ఆరాచకపాలన నడుస్తుందని, ఇట్టి సంఘటనకు కారకులైన వీడీసీ సభ్యులను ఇంతవరకు అరెస్ట్ చేయలేదని వారిపై చర్యలు తీసుకోలేదని ఈ విషయమై అన్ని కుల వృత్తులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంఘాలు రాజకీయా పార్టీల ప్రతినిధులతో చర్చించి సమిష్టి నిర్నయంతో ఐక్యంగా ఉద్యమించాలని ఏప్రిల్ 19న శనివారం ఉదయం 10.30 లకు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రౌండ్ టేండ్ సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి అందరూ సకాలంలో హాజరు కాగలరని కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం లక్ష్యంతో చదవాలి

### వైస్ ప్రిన్సిపల్ డా. డి. లక్ష్మి నరసింహం




ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :విద్యార్థులు జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటే ముందుగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ప్రణాళికాబద్ధంగా చదవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. డి. లక్ష్మి నరసింహం పేర్కొన్నారు. గురువారం, కాగజ్ నగర్ మండలం లోని బలగల గ్రామంలో ఉన్న మైనార్టీ బాలురు 2 పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు కెరీర్ మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం పదేపదే చదవడం, విషయాలను సరిగ్గా అర్థం చేసుకోవడం ఎంతో అవసరమని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విద్యార్థులుగా ఎదగాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ షగుప్తా ఫిర్దాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు సందేశాత్మక నాటికలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, డిఐఓ ముస్తాఫ్ అలీ, మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారి దేవాజీ, ఆర్ఎల్‌సి పుష్పలత, డిఐఇఓ కళ్యాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని, ఉన్నత విద్య ద్వారా జీవిత లక్ష్యాలను సాధించాలన్నారు. వార్షికోత్సవంలో బాలుర 1 పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభ, అకడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, అధ్యాపకులు రామకృష్ణ, రాంబాబు, టిపిటిఎఫ్ నాయకులు ఆసిఫ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ రికార్డుల్లో పేర్ల సవరణకు అవకాశం



ప్రజాపక్షం/ మందమర్రి:ఆస్తి పన్ను రసీదుల్లో పేర్లు, ఇంటి పేర్లు తప్పుగా నమోదు కావడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి పేర్కొన్నారు. గురువారం మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాతపూర్వకంగా ఇచ్చిన రసీదుల్లో ఎలాంటి తప్పులు లేకుండానే ఉన్నా, ఆన్లైన్ ప్రక్రియలో నమోదు సమయంలో అనేక పొరపాట్లు చోటుచేసుకున్నాయని, ప్రజలు ప్రభుత్వ సౌకర్యాలు వినియోగించుకునే సమయంలో ఈ తప్పులు అడ్డంకులుగా మారుతున్నాయని, కావున మున్సిపల్ అధికారులు వీటిని పరిశీలించి వెంటనే సవరించాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తమ స్థిరాస్తులను విక్రయించిన తరువాత, కొత్తగా కొనుగోలు చేసిన వారి పేర్లను మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జిఓ విడుదల చేసి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రజల తరపున ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) తరపున సూచిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ పులిపాక శ్రీనివాస్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి రహమత్ ఖాన్, ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు..



ప్రజాపక్షం/కుంటాల :చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని,విద్యార్థులందరు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు వక్తలు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సృజన విద్యానిలయంలో చదువుతూ నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లాలో 80 నవోదయ సీట్లకు గాను 34 సీట్లను కుంటాల సృజన విద్యానిలయం పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం మండలానికే గర్వకారణమని అన్నారు.ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా మారుమూల కుంటాలలో సేవభావంతో క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయ బృందం,ప్రిన్సిపల్ కే.గంగన్న ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి సునంద ,ఎంఇఓముత్యం,ఎఓ విక్రం,శ్రీనివాస్,పేరెంట్స్ కమటీ ప్రెసిడెంట్, పోషకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

ప్రజాపక్షం/కుంటాల:అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డి.పి.ఓ శ్రీనివాస్ అన్నారు.గురువారం కుంటాల రైతు వేదిక లో కమిటీ సభ్యుల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 21 వరకు లబ్ధిదారులను గుర్తించాలన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ,మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.ప్రజాపాలన లో చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా మంజూరు జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లింబాద్రి,ఎంపీఓ అబ్దుల్ రహీం,వివిధ శాఖల అధికారులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పండిత పరిషత్ ‘కృతజ్ఞత సభ’ పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:స్కూల్ అసిస్టెంట్టుగా ప్రమోషన్లు పొందిన తెలుగు, హిందీ, ఉర్దూ భాషోపాధ్యాయులంతా ప్రభుత్వానికి కృతజ్ఞత చాటుకోవటం అభినందనీయమని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. ఈనెల 20న ఆదివారం న్యూఅంబేడ్కర్ భవన్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా పోస్టర్లను ఆవిష్కరించి డీఈఓ మాట్లాడారు. ప్రమోషన్లతో పాఠశాలలు బలోపేతం అయ్యాయని, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పని చేసి జిల్లా విద్యాశాఖను అగ్రస్థానంలో నిలుపాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ జమీలుల్లా, కె.వి.రమణాచారి, రాష్ట్ర సహాధ్యక్షులు ఘనపురం దేవేందర్, సంఘ బాధ్యులు రాంప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

### ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్



ప్రజాపక్షం/వాంకిడి: వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడిఒ వి. ప్రవీణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న దృష్ట్యా, గత సంవత్సరం అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏమైనా నీటి సమస్యలు ఏర్పడితే, అవి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అలాగే, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన కూలీలకు పని కల్పించాలన్నారు. కూలీలకు కొత్త పనుల కోసం ప్రతిపాదనలు తయారుచేసి, ఉదయమే పని ప్రదేశానికి చేరుకొని పని చేయాలని అవగాహన కల్పించాలని తెలిపారు. పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిఒ, ఎపిఆర్ఒడబ్లుస్, ఎంపిఒ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటాకుర్దు గ్రామ ప్రభుత్వ పాఠశాలను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సందర్శించారు. పాఠశాలలోని రిజిష్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ హాజరై పరీక్షలు రాసే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఫైనాన్స్ షాపులపై దాడులు నిర్వహించిన పోలీసులు

**ప్రజాపక్షం/బోధన్:**నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఫైనాన్స్ షాపులపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్ నేతృత్వంలో 8 ఫైనాన్స్ షాపులపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించి తనిఖీ చేశారు. పోలీసులు దాడులు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న వడ్డీ వ్యాపారాస్తులు పరారయ్యారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల సద్వినియోగం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస, అనంతారం గ్రామాలలో గురువారం రోజున ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరుణ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లోనే రైతులు ధాన్యం అమ్మి కనీస మద్దతు ధర పొందాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సేకరణలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు వారికి సంబధించిన పట్టాపాసు బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాల జిరాక్స్ కాపీలను కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, యం.పి.డి.ఓ. రమాదేవి, నాయబ్ తహసీల్దార్ కార్తీక రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారులు వరప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, ఎపియం వి.గంగాధర్, సి.సి.లు రవీందర్, శ్రీనివాస్, నాయకులు నందయ్య, జలెందర్, వి.ఓ.ఏ.లు యమున, మంజుల, విఓ అధ్యక్షురాలు కవిత, సిబ్బంది, పలువురు రైతులు, కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి మౌలికం



**ప్రజాపక్షం/ జైపూర్ :**మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి మౌలికమని జైపూర్ మండల అంగన్‌వాడి సూపర్వైజర్ కవిత తెలిపారు. గురువారం రామారావుపేట గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క శిశువు జీవితంలో తొలి 1000 రోజులు కీలకమని, ఈ కాలంలో శిశువు బరువు, ఎదుగుదల తల్లిపాలపై, తల్లి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. శిశువుకు తల్లిపాలే శ్రీరామ రక్ష అని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం వల్ల రక్తహీనత తగ్గి ఆరోగ్యం మెరుగవుతోందని తెలిపారు. సున్నా నుండి ఆరు ఏళ్ల లోపు పిల్లలంతటికీ ఎత్తు, బరువు కొలవడం జరిగిందని, తక్కువగా ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు తాజా పండ్లు, ఆకుకూరలు, సిరిధాన్యాలతో తయారైన ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్ పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ సందర్భంగా సిరిధాన్యాలతో తయారుచేసిన వంటకాల ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజిత, అంగన్‌వాడి టీచర్లు , ఆయాలు, మహిళా సంఘాల సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని రక్షించిన మంచిర్యాల పోలీసులు



**ప్రజాపక్షం/ మంచిర్యాల :**మతిస్థిమితం సరిగ్గా లేని ఓ వృద్ధురాలిని ఆదుకునేందుకు మంచిర్యాల పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. గురువారం జాఫర్‌నగర్ సాయి బాబా ఆలయం వద్ద ధీన దుస్థితిలో తిరుగుతున్న 60 సంవత్సరాల వయసు గల వృద్ధురాలిని రామగుండం పోలీస్ కమీషనరేట్‌కి చెందిన సూపరింటెండెంట్ సంధ్య గమనించి వెంటనే ఆమె ఈ సమాచారాన్ని కల్వరి యువశక్తి అనాథ ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కల్వరి కుమార్‌కు తెలిపారు. సమాచారం అందుకున్న డాక్టర్ కుమార్ ఎస్ఐ కిరణ్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ స్పందనతో తక్షణమే కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత వృద్ధురాలిని క్షేమంగా తీసుకెళ్ళి వృద్ధురాలిని కాలేజీ రోడ్డులోని పాత శిశుమందిర్ సమీపంలోని కల్వరి యువశక్తి అనాథ ఆశ్రమంలో చేర్పించి, సురక్షిత ఆశ్రయం కల్పించారు. ఈ ప్రక్రియ అంతా ఎంతో శ్రద్ధగా, బాధ్యతతో నిర్వహించిన కానిస్టేబుల్ సత్యనారాయణ, రాజ్ కుమార్‌ల మానవీయ వైఖరికి స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్వరి కుమార్ మాట్లాడుతూ ఇలాంటి నిరాశ్రయ వృద్ధులు, మతిస్థిమితం లేని వారు కనిపిస్తే తనకు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని, గత పది సంవత్సరాలుగా తన స్వంత ఖర్చులతో వారికి ఆశ్రయం కల్పిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ప్రత్యేకమైన రోజులను ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మరింత అర్థవంతంగా మార్చుకోవచ్చు అని పేర్కొన్నారు.

## ఆ గ్రామములో ఉపాధికి ఊచకోత

### నిస్సహాయస్థితిలో నిరుపేద కూలీలు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యానికి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గండికొడుతున్నది. కూలీలకు పని కల్పించడం, నిరుపేదల కడుపు నింపేందుకు ఉద్దేశించిన ఈ ఉపాధి లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నది. ఉపాధి హామీ పథకంలో గతంలో ఎన్నడూలేనివిధంగా కొత్త విధానాలను తీసుకొస్తున్నదని కూలీలు వాపోతున్నారు. జాబ్ కార్డున్న ప్రతి నిరుపేద కుటుంబానికి వంద రోజులు పని కల్పించడమే ఈ ఉపాధి హామీ లక్ష్యం. కానీ ఆ గ్రామంలో వారం తప్పించి వారం అంటే నెలకు కేవలం 15 రోజుల పని మాత్రమే కల్పిస్తుంది. ఇదేంటని కూలీలు ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌ని అడిగితే ఇది ఇంతే మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని సమాధానం చెప్తుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం తప్పించి వారం పని కల్పించడం ఈ నిబంధన కేవలం ఆ గ్రామంలోనేనా లేక తెలంగాణ అంతటనా అని కూలీలు కన్ఫ్యూజన్లో ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కూలీలను ఇలా ఇబ్బంది పెట్టడం పనిలో కోత విధించడం సరైంది కాదని ఇది తెలిసిన వారందరు అంటున్నారు. సంబంధిత అధికారి జోక్యం చేసుకొని ఆ గ్రామంలో విచారణ చేపడితే ఇంకిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని కూలీలు అంటున్నారు.జరుగుతున్న అన్యాయంపై మీడి యా ము ందుకు వచ్చి చెప్పే సాహసం చేయలేకపోతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మండల అధికారి జోక్యం చేసుకొని విచారణ చేపట్టి చర్య లు తీ సుకుంటారా లేక గమ్మున ఊరుకుంటారా అన్నది వేచి చూ డాల్సిందే.

## కార్య నిర్వాహక వ్యవస్తలు వెన్నంటి నడిచాయి

### ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :**జిల్లా ప్రదాన న్యాయమూర్తిగా మూడు సంవత్సరాల నాలుగు నెలలు విజయవంతంగా పనిచేయుటకు జిల్లా కార్యనిర్వాహక వ్యవస్తల పూర్తి సహాయ సహకారాలు అందించడం వల్లే జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా విజయం సాధించగలిగానని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. గురువారం కోర్టు సముదాయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షు డు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజుల ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదన్నారు. జిల్లా ప్రజలతో పాటు నిజామాబాద్ బార్ అసోసియేషన్ సి బ్బంది తోడ్పాటు వల్లే జిల్లాలో చేపట్టిన ప్రతి కార్యక్రమం వి జయవంతం అయ్యిందన్నారు . న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్త, పౌర సమాజపు కృషి వలన చట్టాల వి స్తృత ప్రయోజనాలు ప్రజల దరికి చేరువ చేయగలిగామని అన్నారు. జిల్లా న్యాయ సేవ సాధికార సంస్త ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దిలీప్, సరేష్, సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి, కోశాధికారి , లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్, న్యాయవాదులు , ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్, మాజీ పిపి,బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనాలు పట్టివేత

**ప్రజాపక్షం/వాంకిడి:**అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న నాలుగు వాహనాలను బుధవారం పట్టుకున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ముందస్తు సమాచారం ఆధారంగా వాంకిడి మండలంలోని అకిని గ్రామ సమీపంలో పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ ప్రశాంత్, నాలుగు వాహనాలను అడ్డుకున్నారు. గడ్చందూర్ (మహారాష్ట్ర) నుంచి రాజురాంపల్లి మార్కెట్ వైపు బులెరో వాహనాలలో ఎనిమిది ఎద్దులను తరలిస్తున్నట్లు గుర్తించారు. తగిన అనుమతులు లేకపోవడంతో వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల్లో పశువులను తరలించిన షేక్ ఫక్రుద్దీన్, మహమ్మద్ మూర్తుజ్ అలీ, మహమ్మద్ అజీమ్, మహమ్మద్ ముఫీద్ అలీ, మహమ్మద్ ముకేత్ అలీ, ముకేత్ అలీ, మోసీన్ ఖాన్, షేక్ కుతుబుద్దీన్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ రవాణాను కట్టడి చేయడమే లక్ష్యంగా నిరంతర తనిఖీలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు

## ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బిజెపి సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు నివాసంలో, బిజెపి జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలంతో కలిసి నూతనంగా ఎన్నికైన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్, వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచయ్య లను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసి హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడి వారిని ఐక్యమత్యం చేసిన ఘనత వీరిదని, పోరాటాలు చేసి వారి హక్కులను సాధించుకున్నపుడే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుంకరి పెంటయ్య, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**ప్రజాపక్షం/నెన్నెల :**మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని మైలారంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. మైలారం వాగు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి, ట్రాక్టర్లను జప్తు చేసినట్లు నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాక్టర్ల ఓనర్లు పసుల రవీందర్, గడ్డం సాయి కుమార్ గౌడ్, అత్తి సాయి, కొమ్ము రాజేష్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణాపై సమాచారం అందించడానికి ప్రజలు సహకరించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు.

## సహకార రంగం అభివృద్ధికి ప్రభుత్వాల కృషి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా సహకార అధికారి సి.హెచ్.మనోజ్ కుమార్ మాట్లాడుతూ సహకార రంగం అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాయికల్ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి తమ సంఘం పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ ఆడిట్ అధికారి ఎం.సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు సాయికుమార్ గౌడ్, నాగ సంకీర్త్, ఎ.మల్లేశం, స్వప్న, వేణుమాధవ్, ప్యాక్స్ రాయికల్ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఇతర డైరెక్టర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులను దోచుకుంటున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు

### ఇష్టారీతిగా పరీక్ష, ఇతర ఫీజులు అని వసూలు

### యూనివర్సిటీ, ఉన్నత విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం

### ఫీజు రీయింబర్స్ మెంట్ కాకుండా అదనంగా ఐదు వేలు అంటా

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాలలో కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు అడ్డు అదుపు లేకుండా విద్యార్థులను దోచుకుంటున్నారు. మొదట కళాశాలలో విద్యార్థులను చేర్చుకునేటప్పుడు అన్ని ఉచితంగా అందిస్తామని చెప్పడం, తర్వాత వివిధ రకాల ఫీజులు అని చెప్పి అధికమొత్తంలో ఫీజులు నిరంతరం వసూలు చేస్తున్నారనీ రోజు రోజుకు కళాశాలల ఆగడాలు తీవ్రం అవుతున్నాయని విద్యార్థులు, వారి తల్లితండ్రులు కళాశాల యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాలలో కొన్ని కళాశాలలు తరగతుల నిర్వహణ సరిగా లేదని, అవగాహన లేని లెక్చరర్స్ తో విద్యాభోధన నిర్వహిస్తున్నారని, కొన్ని కళాశాలలు ఐతే ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే ఫీజు రియాంబర్స్ మెంట్ కోసం కళాశాలలు నడిపిస్తున్నట్టు ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగిత్యాలలోని కొన్ని కళాశాలలు తరగతుల నిర్వహణ పూర్తి స్థాయిలో జరగడం లేదనీ, నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని కళాశాల యాజమాన్యాలను ప్రశ్నించగా యాజమన్యంకు ఫీజు రీయింబర్స్ మెంట్ మంజూరు కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుకే కళాశాలలో అతి తక్కువ వేతనాలతో సబ్జెక్టుల, పార్ట్ టైమ్ ప్రాతిపదికన అధ్యాపకులను నియమించుకుని కళాశాలలను నిర్వహిస్తున్నామని కళాశాల యాజమాన్యాలు తెలిపారు. **జగిత్యాలలో ఇష్టారీతిగా పరీక్ష, ఇతర ఫీజులు అని వసూలు :** కొన్ని సంవత్సరాల క్రితం డిగ్రీలో సెమిస్టర్ విధానాన్ని అమలు చేయడం జరిగింది. ఈ సెమిస్టర్ విధానంలో సంవత్సరంకు రెండు సార్లు సెమిస్టర్ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ సెమిస్టర్ పరీక్షల కోసం చెల్లించాల్సిన పరీక్ష ఫీజు 800 నుంచి 900 వరకు ఉంటాయి. కానీ జగిత్యాలలోని కొన్ని ప్రవేటు డిగ్రీ కళాశాలలు మాత్రం 1800 రూపాయల నుండి 2000 వరకు ఒక్కొక్క విద్యార్థి దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్నారనీ విద్యార్థులు వాపోతున్నారు. కళాశాలలో చేరేటప్పుడు అన్ని ఉచితమే అని చెప్పిన కళాశాల యాజమాన్యాల్లు తర్వాత మాత్రం స్కాలర్ షిప్ రెనివల్ ఫీజు అని 500 రూ॥, ప్రాక్టికల్ రికార్డ్ బుక్స్ ఫీజు॥ అని 500 నుంచి 1000 రూ, ల్యాబ్ ఫీజు అని 1000 రూ టీసి ఇచ్చేటప్పుడు టిసి ఫీజు అని 10000 అక్షరాల పది వేల రూపాయలు, జగిత్యాలలోని కొన్ని కళాశాలలు ప్రతి సంవత్సరం వచ్చే ఫీజు రీయింబర్స్ మెంట్ కాకుండా అదనంగా ఐదు వేలు కడితేనే సెమిస్టర్ పరీక్షల హల్ టికెట్స్ అందజేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా యూనివర్సిటీ, ఉన్నత విద్యాశాఖ అధికారులు జగిత్యాలలోని డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడీలను అరికట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎఎంసిచైర్మన్ భీమా సంతోష్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ పేర్కొన్నారు .గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చందోలి ,బొంకూరు ,వెనుగుమట్ల ,లోత్తు నూరు ,వెంగలాపూర్ ,శంకర్రావుపేట్ గ్రామాల్లో ఫ్యాక్స్ ,ఐకెపి ఆధ్వర్యంలో ,నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని కాబట్టి రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని రైతులకు తెలిపారు .గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని ,సెంటర్లలో రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు .కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మాధవరావు ,ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,ఐకెపి ఎపిఎం త్రివేణి , సీసీలు ,వివో ఏలు ,గ్రామ సంఘం సభ్యులు ,శంకర్రావుపేట మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపీటీసీ ,కాంగ్రెస్ సీనియర్ నా యకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగిత్యాల జిల్లా జిల్లా ఎండపల్లి వెల్గటూర్ మండలంలోని గుల్లకోట, రాజారంపల్లి రాంనూర్ గ్రామాలలో మార్కెట యార్డ్ చైర్మర్ గుండాటి గోపికా జితేందర్‌రెడ్డి సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎయంసీ వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి, డైరెక్టర్లు , పిఏసిఎస్ చైర్మన్ రాంరెడ్డి, రత్నాకర్, మండల నాయకులు శైలేంధర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వివిధ గ్రామ నాయకులు , ఎండపల్లి వెల్గటూర్ యంఆర్‌వోలు అనిల్‌కుమార్, శేఖర్, ఏపియం చంద్రకళ, గంగారం, సీసీలు, వీవోఏలు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను పెంచాలి

### మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/ధర్మపురి:**ఏరియాఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం ధర్మపురి ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు గైనకాలజిస్టు, మత్తు వైద్య నిపుణులు, డాక్టర్లు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ఉన్న వెల్గటూర్, బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుండి గర్భవతులను ఎక్కువగా సాధారణ కాన్పులకు తరలించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు నిర్దేశిత లక్ష్యాన్ని సూచించారు. గర్భవతిగా నమోదు చేసినప్పటి నుండి వారిని మోటివేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, డిసిహెచ్ డాక్టర్ రామకృష్ణ, హెచ్ఈవో రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల డబ్బును ప్రజలకు అందించడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్లను, జగిత్యాల పట్టణ 8 వ వార్డు భవాని నగర్ లో 14 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ...జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మెడికల్ హబ్ గా జగిత్యాలను తీర్చిదిద్దుతానని, రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయనీ, జగిత్యాల మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్ ఇలా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, జగిత్యాల జిల్లాగా ఏర్పడ్డ తర్వాత పట్టణ అభివృద్ధికి పరిసర గ్రామాలను శివారు ప్రాంతాలను కలపడం వల్ల అభివృద్ధి సాధ్యం అవుతుందని, మెడికల్ కాలేజి మంజూరు చేసి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు కాక కాంట్రాక్టర్ చేతులెత్తేసే పరిస్తితి వచ్చిందని, జగిత్యాలలో పేద ప్రజలకు అందుబాటులోకి 4520 డబల్ బెడ్ రూం ఇళ్లు.ప్రజల డబ్బు ప్రజలకు అందించడమే ప్రజా ప్రతినిధుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లులు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మ ణ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ , మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నరసయ్య, వార్డు నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను ప్రారంభించిన ఎంఎల్ఏ సంజయ్‌కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణ 10 వవార్డులో లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖాన ను ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ అవగాహన పోస్టర్‌ను ఎంఎల్ఏ, తాజా మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్‌తో కలిసి ఆవిష్కరించారు. పట్టణంలోని 18వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) 10 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను ఎంఎల్ఏ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరయ్యాయని, జగిత్యాల మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాల క్రిటికల్ కేర్ యూనిట్ ఇలా అన్ని రకాలుగా జగిత్యాల పట్టణం అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భారతి రాజయ్య, చుక్క నవీన్, మాజీ ఎంపీటిసి తురగ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, చిరంజీవి, ప్రవీణ్, కిషోర్‌రెడ్డి, నరేష్, డీఈ మిలింద్, ఏఈ విజయ్, అనిల్ పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భౌతిక దాడులను ఖండించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి బిజెపిమండల అధ్యక్షులు కట్ట మహేశ్ ఇంటిపై పార్టీ కార్యకర్తల పైన కాంగ్రెస్ నాయకుల భౌతిక దాడులపై బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి గురువారం పరామర్శించి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దాడి చేసిన నింధితులను రిమాండ్ చేయడంలో పోలీసులు జాప్యం ఎందుకు జరుగుతోందని వారు ప్రశ్నించారు. వెంటనే నింధితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్షనిజన్నీ పెంపొందిస్తున్నార అని ప్రశ్నించారు.రాజకీయాల్లో ఆరోపణలకు ప్రతి ఆరోపణలను చేయాలి కానీ భౌతిక దాడులకు దిగక్షడం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు పథకాల పై ఎలాంటి అవగాహన లేకుండ మాట్లాడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నబిజెపి నాయకులపై దాడి సిగ్గు చేటని వారు అన్నారు.రిమాండ్ చేయడంలో పోలీసులు మరింత జాప్యం జరుగుతే తదుపరి కార్యాచరణ రూపొందిస్తామన్నీ వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ ఇంఛార్జి కన్నం అంజన్న, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, పెద్దపల్లి పార్లమెంట్ మాజీ కన్వీనర్ తాడ్వాయి రాంగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు , వివిధ మండలాల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి రావు, హనుంతరావు బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సింగరావు ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో ....

### విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు



**ప్రజాపక్షం/మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపలకల నర్సింగరావు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నర్సింగరావు 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు. అనంతరం నర్సింగరావుని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్‌రెడ్డి కోరారు. ఫెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రభత్వం వెంటనే మంజూర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయ నరిసంహారావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజగోవింవరెడ్డి, పిఆర్టియు టిఎస్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పోషణ పక్షం ....ఆరోగ్య లక్ష్యం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ,ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి పాల్గొని మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు .అలాగే గర్భిణీ స్త్రీలు ,బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం , పిల్లలకు అందించాల్సిన పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించారు . తల్లి పాల ప్రాముఖ్యత 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు పెరుగుదల పర్యవేక్షణ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది .పిల్లలు ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన బరువు ఉండేలా మంచి పౌష్టికాహారం పిల్లలకు అందించాలని స్థానికంగా లభించే పండ్లు కూరగాయలు గుడ్లు ఆకుకూరలు పాలు చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు పెట్టాలని బయట జంక్ ఫుడ్ పెట్టకూడదని చెప్పారు .చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ సామల రాజేశం మాట్లాడుతూ అత్యవసర సమయంలో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చెయ్యాలని ,365 రోజులు సేవలు అందుబాటులో ఉంటాయని పిల్లలు లేదా వారి తల్లిదండ్రులు ఎవరైనా ఆపదలో ఉన్న పిల్లలకు సహాయం కోసం ఫోన్ చేయవచ్చని అన్నారు .అనంతరం ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి ,సూపర్వైజర్ జ్యోతి ,అంగన్వాడి టీచర్ సరోజన ,ఆశ కార్యకర్త మంజుల తల్లులు పిల్లలు కిశోర బాలికలు పాల్గొన్నారు.